# లోహాలు 1

1. **లోహాలు మెరవడానికి కారణం?**

ఎ) తెల్లని పూత పూయడం

బి) వాటిలో స్వేచ్ఛగా ఉండే ఎలక్ట్రాన్లు కాంతిని పరావర్తనం చేయడం

సి) వెండిపూత డి) ఏదీకాదు

2. **లోహ లక్షణాలు?**

ఎ) తీగలు, రేకులుగా సాగదీయగలం

బి) లోహ ఆక్సైడ్‌లు నీటిలో కరిగి క్షారా లనిస్తాయి

సి) అయానిక సమ్మేళనాలనిస్తాయి

డి) పైవన్నీ

3. **లోహాలు మంచి విద్యుద్వాహకాలు  కావడానికి కారణం?**

ఎ) వాటిలోని స్వేచ్ఛా అయాన్‌లు

బి) వాటిలోని స్వేచ్ఛా ఎలక్ట్రాన్లు

సి) ద్రవ రూపంలో ఉంటాయి కాబట్టి

డి) తీగలుగా సాగదీయవచ్చు కాబట్టి

4. **లోహాలు తేలికగా ఎక్కడ తుప్పు పడతాయి?**

ఎ) వాతావరణం పొడిగా ఉండే ప్రాంతంలో

బి) గాలి, నీటి ఆవిరి ఏవీ లేని ప్రాంతంలో

సి) తేమ ఎక్కువగా ఉండే సముద్ర తీరాలు

డి) నదీతీర ప్రాంతంలో

5. **తుప్పు పట్టకుండా జింక్ వంటి లోహాలను ఇతర లోహాలపై పూత పూసే ప్రక్రియకు పేరు ?**

ఎ) ఎలక్ట్రాలసిస్        బి) గాల్వనైజేషన్

సి) ఆస్మాసిస్   డి) విద్యుద్విశ్లేషణ

6. **అయస్కాంతీకరణ చెందలేని లోహం?**

ఎ) నికెల్ బి) కోబాల్ట్

సి) ఇనుము    డి) జింక్

7. **ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే లోహం?**

ఎ) రాగి   బి) వెండి

సి) బంగారం  డి) ఇనుము

8. బంగారు ఆభరణాల్లో రాగి కలపడానికి కారణం?

ఎ) ఖర్చు తగ్గించుకోవడానికి

బి) రాగి చవక కాబట్టి

సి) గట్టిదనం కోసం డి) ఏదీకాదు

9. తుప్పు పట్టినప్పుడు ఇనుము ఏర్పర్చే సమ్మేళనం?

ఎ) ఫెర్రస్ సల్ఫేట్ బి) ఫెర్రిక్ సల్ఫేట్

సి) ఫెర్రస్ ఆక్సైడ్ డి) ఫెర్రిక్ ఆక్సైడ్

10. విద్యుత్ పరికరాల్లో సాధారణంగా వాడే లోహం?

ఎ) వెండి బి) రాగి

సి) బంగారం డి) ఇనుము

11. గది ఉష్ణోగ్రత వద్ద ద్రవరూపంలోని లోహం?

ఎ) పాదరసం బి) గాలియం

సి) ఎ,బి డి) ఏదీకాదు

12. హిమోగ్లోబిన్‌లో ఉండే లోహం?

ఎ) ఐరన్ బి) కోబాల్ట్

సి) సోడియం డి) పొటాషియం

13. విటమిన్ బి-12లో ఉండే లోహం?

ఎ) ఐరన్ బి) కోబాల్ట్

సి) పొటాషియం డి) సోడియం

14. వండర్ మెటల్‌గా దేన్ని పిలుస్తారు?

ఎ) అల్యూమినియం బి) టైటానియం

సి) బంగారం డి) వెండి

15. ఇటీవల ఆభరణాల తయారీలో బంగారం, వెండితోపాటు ఏ లోహాన్ని వాడుతున్నారు?

ఎ) ఇనుము బి) రాగి

సి) టైటానియం డి) స్టీల్

16. చవక, తేలిక, గట్టిదనం ఉండటంవల్ల విమా నాల తయారీలో వాడే లోహం?

ఎ) బంగారం బి) వెండి

సి) టైటానియం డి) అల్యూమినియం

17. శరీరంలో ఏ లోహం లోపిస్తే రక్తహీనత (ఎనీమియా) వస్తుంది?

ఎ) కోబాల్ట్ బి) సోడియం

సి) పొటాషియం డి) ఇనుము

18. రేడియోధార్మికత నుంచి రక్షించే లోహం?

ఎ) కోబాల్ట్ బి) ఐరన్

సి) లెడ్ (సీసం) డి) టంగ్‌స్టన్

19. విద్యుత్ బల్బుల్లో వాడే ఫిలమెంట్ ఏ లోహంతో తయారు చేస్తారు?

ఎ) టంగ్‌స్టన్ బి) ఐరన్

సి) టైటానియం డి) స్టీల్

20. గొడ్డలి, కొడవలి వంటి పనిముట్లు చేసేట ప్పుడు వేడిగా ఉన్నప్పుడే చల్లారుస్తారు. తగిన మోతాదులో నీటిలో ముంచడంవల్ల గట్టిదనం వస్తుంది. ఈ ప్రక్రియ పేరు?

ఎ) టెంపరింగ్ బి) అన్నీలింగ్

సి) సోల్డరింగ్ డి) ప్లాస్టరింగ్

21. వేడి లోహాన్ని నెమ్మదిగా చల్లార్చే ప్రక్రియ పేరు?

ఎ) టెంపరింగ్ బి) అన్నీలింగ్

సి) సోల్టరింగ్ డి) ప్లాస్టరింగ్

22. మొక్కల పత్రహరితంలో ఉండే లోహం?

ఎ) ఐరన్ బి) మెగ్నీషియం

సి) వెండి డి) కాపర్

23. క్యాన్సర్ చికిత్సలో వాడే రేడియోధార్మిక లోహం?

ఎ) కోబాల్ట్ – 60 బి) సోడియం – 23

సి) యురేనియం – 235

డి) సిల్వర్ – 107

24. ఎముకలు, దంతాల పుష్టికి పాల నుంచి అవ సరమయ్యే లోహ అయాన్?

ఎ) సోడియం బి) పొటాషియం

సి) కాల్షియం డి) ఐరన్

25. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడ్డానికి కారణమైన కాల్షియం సమ్మేళనం ఏది?

ఎ) కాల్షియం క్లోరైడ్

బి) కాల్షియం కార్బోనేట్

సి) కాల్షియం ఆక్సలేట్

డి) కాల్షియం ఆక్సైడ్

26. ముత్యాల్లో ఉండే రసాయన సమ్మేళనం?

ఎ) కాల్షియం క్లోరైడ్

బి) కాల్షియం కార్బోనేట్

సి) కాల్షియం ఆక్సలేట్

డి) కాల్షియం ఆక్సైడ్

27. రక్తం గడ్డ కట్టడానికి అవసరమైన లోహం?

ఎ) కాల్షియం బి) సోడియం

సి) పొటాషియం డి) మెగ్నీషియం

28. కండరాలు సంకోచించడానికి ఏ లోహం అవసరం?

ఎ) కాల్షియం బి) సోడియం

సి) పొటాషియం డి) మెగ్నీషియం

29. అధిక రక్తపోటు ఉన్న వారి ఆహారంలో ఏ లోహ అయాన్ తక్కువగా ఉండాలి?

ఎ) కాల్షియం బి) సోడియం

సి) మెగ్నీషియం డి) క్లోరిన్

30. ఫొటోక్రోమిక్ కళ్లద్దాల్లో వాడే లోహం?

ఎ) ఐరన్ బి) టైటానియం

సి) సిల్వర్ డి) టంగ్‌స్టన్

31. కృత్రిమ వర్షాల కోసం సాధారణ ఉప్పు (సోడియం క్లోరైడ్)తో పాటు వాడే రసాయనిక పదార్థం ఏది?

ఎ) సిల్వర్ క్లోరైడ్ బి) సిల్వర్ బ్రోమైడ్

సి) సిల్వర్ అయొడైడ్ డి) సిల్వర్ నైట్రేట్

32. ఎన్నికలప్పుడు, చేతి వేలిపై గుర్తు వేయడానికి వాడే సిరాలో ఉండే రసాయన సమ్మేళనం?

ఎ) సిల్వర్ నైట్రేట్ బి) ఫెర్రిక్ ఆక్సైడ్

సి) కాపర్ సల్ఫేట్ డి) బొగ్గుపొడి

33. బాక్సైట్ ఖనిజం నుంచి వెలికి తీసిన లోహం?

ఎ) ఐరన్ బి) వెండి

సి) బంగారం డి) అల్యూమినియం

34. పొడిసున్నం (కాల్షియం ఆక్సైడ్) నీటిలో కరిగిస్తే ఏర్పడే తడిసున్నం పేరు కాల్షియం హైడ్రాక్సైడ్. దీన్ని గోడకు వేసిన కొద్దిసేపటి తర్వాత గాలిలోని కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చు కుని ఎండి తెల్లగా మారుతుంది. ఈ ప్రక్రియలో చివరగా ఏర్పడే పదార్థం?

ఎ) కాల్షియం క్లోరైడ్

బి) కాల్షియం కార్బొనేట్

సి) కాల్షియం బైకార్బొనేట్

డి) కాల్షియం ఆక్సైడ్

35. ఇస్త్రీపెట్టెలోని కాయిల్‌లో వాడే మిశ్రమ లోహం?

ఎ) బ్రాంజ్ బి) బ్రాస్

సి) నిక్రోమ్ డి) గన్‌మెటల్

**36. పైరైటీస్ రూపంతో దొరికే ఖనిజం?**

ఎ) ఇనుము బి) కాపర్

సి) రెండూ డి) ఏదీకాదు

**37. కేరళ తీరంలో లభించే మోనోజైట్ ఇసుక నుంచి లభించే ఖనిజం?**

ఎ) యురేనియం బి) థోరియం

సి) బంగారం డి) వెండి

**38. కిందివాటిలో కఠినమైన లోహం?**

ఎ) ఐరన్ బి) వెండి

సి) బంగారం డి) టంగ్‌స్టన్

**39. కిందివాటిలో అర్ధలోహం?**

ఎ) జెర్మేనియం బి) ఆర్సెనిక్

సి) ఎ,బి డి) ఏదీకాదు

**40. కాంతి విద్యుత్ ఘటాల్లో వాడే లోహం?**

ఎ) సీసియం బి) కాల్షియం

సి) బంగారం డి) ఇనుము

**41. నూనెలు హైడ్రోజనీకరణం చేసి కొవ్వులు (డాల్డా) తయారుచేసే ప్రక్రియలో ఉత్ప్రేరకంగా వాడే లోహం?**

ఎ) ఇనుము బి) నికెల్

సి) కాపర్ డి) లెడ్

**42. కంచు (బ్రాంజ్) మిశ్రమలోహంలోని అనుఘటక లోహాలు?**

ఎ) టిన్+కాపర్ బి) కాపర్+జింక్

సి) సిల్వర్+గోల్డ్ డి) ఐరన్+క్రోమియం

**43. ఇత్తడి (బ్రాస్) మిశ్రమలోహ సంఘటనం?**

ఎ) రాగి+జింక్ బి) రాగి+టిన్

సి) రాగి+నికెల్ డి) రాగి+సిల్వర్

**44. టిన్, లెడ్, ఆంటిమొనీల మిశ్రమలోహం?**

ఎ) గన్ మెటల్ బి) సోల్డర్ మెటల్

సి) టైప్ మెటల్ డి) నిక్రోమ్

**45. కింది వాటిలో ఫెర్రస్ అల్లాయ్ (ఇనుముతో కూడిన మిశ్రమలోహం)?**

ఎ) ఇత్తడి బి) జెర్మన్ సిల్వర్

సి) స్టీల్ డి) కంచు

46. జెర్మన్ సిల్వర్ మిశ్రమ లోహంలో ఉండనిది? ఎ) కాపర్ బి) నికెల్

సి) జింక్ డి) సిల్వర్

47. ఆమ్ల వ్యతిరేకతలో ఉపయోగించే బలహీన క్షారం?

ఎ) సోడియం హైడ్రాక్సైడ్

బి) మెగ్నీషియం హైడ్రాక్సైడ్

సి) అల్యూమినియం హైడ్రాక్సైడ్

డి) బి,సి

48. మిల్క్ ఆఫ్ మెగ్నీషియం అని దేనికి పేరు?

ఎ) మెగ్నీషియం హైడ్రాక్సైడ్

బి) మెగ్నీషియం సల్ఫేట్

సి) మెగ్నీషియం క్లోరైడ్

డి) మెగ్నీషియం క్రోమేట్

49. లోతుగా తవ్విన బోరుబావుల నీటి ద్వారా వచ్చే విషపూరిత లోహం?

ఎ) క్రోమియం బి) లెడ్

సి) ఆర్సెనిక్ డి) యాంటిమొని

50. మానసిక వ్యాధులు నయం చేయడానికి ఉపయోగించే సమ్మేళనం?

ఎ) లిథియం కార్బొనేట్

బి) సోడియం కార్బొనేట్

సి) సోడియం బైకార్బొనేట్

డి) పొటాషియం కార్బొనేట్

SAKSHI

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | డి | 3 | బి | 4 | సి | 5 | బి |
| 6 | డి | 7 | సి | 8 | సి | 9 | డి | 10 | బి |
| 11 | సి | 12 | ఎ | 13 | బి | 14 | బి | 15 | సి |
| 16 | డి | 17 | డి | 18 | సి | 19 | ఎ | 20 | ఎ |
| 21 | బి | 22 | బి | 23 | ఎ | 24 | సి | 25 | సి |
| 26 | బి | 27 | ఎ | 28 | ఎ | 29 | బి | 30 | సి |
| 31 | సి | 32 | ఎ | 33 | డి | 34 | బి | 35 | సి |
| 36 | సి | 37 | బి | 38 | డి | 39 | సి | 40 | ఎ |
| 41 | బి | 42 | ఎ | 43 | ఎ | 44 | బి | 45 | సి |
| 46 | డి | 47 | డి | 48 | ఎ | 49 | సి | 50 | ఎ |